# అరుణాచలంలో అరుణాచలేశ్వరుని

# గురించి తెలుసుకుందాం:-



## అరుణాచలంలో అరుణాచలేశ్వరుని గురించి తెలుసుకుందాం:-

ఇది తమిళనాడు లో ఉన్న పుణ్యక్షేత్రం.

అరుణాచలం లేదా "అన్నామలై" తమిళనాడు రాష్ట్రములో ఉంది. అరుణాచలం పంచభూతలింగ క్షేత్రాలలో ఒకటి. దక్షిణభారతంలో వెలసిన పంచలింగ క్షేత్రములలో అగ్నిభూతమునకిది ప్రతీక. అరుణాచలము అనగా అరుణ - ఎర్రని, అచలము - కొండ. ఎర్రని కొండ అని తాత్పర్యము. అ-రుణ అంటే పాపములను పరిహరించునది అని అర్ధము. తమిళంలో " తిరువణ్ణామలై " అంటారు. తిరు అనగా శ్రీ, అణ్ణామలై అనగా పెద్దకొండ అని విశ్లేషణ. ఇది చాలా గొప్ప పుణ్యక్షేత్రము. స్మరణ మాత్రము చేతనే ముక్తినొసగే క్షేత్రము. కాశీ, చిదంబరము, తిరువారూరుల కంటే మిన్నయని భక్తులు విశ్వసిస్తున్నారు.

అరుణాచలేశ్వర స్వామి దేవాలయం

అరుణాచలేశ్వరుడు

తమిళం:

అరుల్మిగు అన్నామలైయర్ తిరుకోయిల్

ప్రదేశము

దేశము:

భారతదేశము

రాష్ట్రం:

తమిళనాడు

జిల్లా:

తిరువన్నామలై జిల్లా

స్థానికం:

తిరువన్నామలై

ఆలయ వివరాలు

ప్రధాన దైవం:

అరుణాచలేశ్వర స్వామి

(పంచభూత లింగాలలో అగ్నిలింగం) (స్థానికం-అన్నామలైయర్)

(శివుడు)

ప్రధాన దేవత:

అపిత కుచళాంబికా అమ్మవారు

(స్థానికంగా - ఉన్నామలై అమ్మన్) (ఉమాదేవి అయిన పార్వతి)

పుష్కరిణి:

అగ్ని తీర్థం, బ్రహ్మ తీర్థం

ముఖ్య_ఉత్సవాలు:

కార్తీక దీపం

నిర్మాణ శైలి, సంస్కృతి

వాస్తు శిల్ప శైలి :

ద్రావిడ నిర్మాణశైలి

అరుణాచలం వేద, పురాణాలలో కొనియాడబడ్డ క్షేత్రము.

అరుణాచలేశ్వర దేవాలయం శివాజ్ఞచేత విశ్వకర్మచే నిర్మింపబడిందనీ, దాని చుట్టూ అరుణమనే పురము నిర్మింపబడినదనీ పురాణములు తెలుపుతున్నాయి.

అక్కడ జరుగవలసిన పూజావిధానమంతా గౌతమ మహర్షి శివాజ్ఞ చేత ఏర్పాటు చేశారని స్కాంద పురాణాంతర్గతమైన అరుణాచలమహాత్మ్యం తెలుపుతున్నది.

ఈ కొండ శివుడని పురాణములు తెల్పుచుండటము చేత ఈ కొండకు తూర్పున గల అరుణాచలేశ్వరాలయము కంటే ఈ కొండకే ఎక్కువ ప్రాధాన్యమీయబడుతున్నది. ఇది జ్యోతిర్లింగమని

చెప్పుకొనబడుతున్నది. ఇది తేజోలింగము గనుక అగ్ని క్షేత్రమంటారు.

ఈ అరుణాచలం పరమేశ్వరుని జ్యోతిర్లింగ స్వరూపం కావటంవలన దీనిని చుట్టూ ప్రదక్షిణం చేయటం సాక్షాత్తు శివునికి ప్రదక్షిణము అని భక్తుల విశ్వాసం.

రమణ మహర్షి దీని ప్రాముఖ్యాన్ని పదేపదే ఉద్ఘోషించి ఉన్నారు, పాదచారులై శివస్మరణగావిస్తూ ప్రదక్షిణ చేసేవారికి మహాపుణ్యం సిద్ధిస్తుందని మహాత్ముల వచనం. అందుచేత నిత్యమూ, అన్నివేళలా ఎంతోమంది గిరిప్రదక్షిణం చేస్తూ ఉంటారు. గిరిపైన గల మహౌషధీ ప్రభావం వల్ల శరీరమునకు, శివస్మరణవల్ల మనస్సుకూ, శివానుగ్రహం వల్ల ఆధ్యాత్మిక జీవనానికి స్వస్థత చేకూరుతుందని భక్తుల నమ్మకం. గిరిప్రదక్షణం చాలా వరకు తారు రోడ్డు పైనే జరుగుతుంది. ఈ మధ్య కాలంలో గిరిప్రదక్షణం చేయడానికి వీలుగా రోడ్డు పక్కన కాలిబాట కూడా వేసారు. ఎక్కువ మంది ఉదయం సూర్యతాపాన్ని తట్టుకోవడం కష్టం కనుక రాత్రి పూట లేదా తెల్లవారుజామున చేస్తారు. రమణాశ్రమానికి 2 కి.మీ. దూరం వెళ్ళిన

తరువాత కుడివైపుకు తిరిగి రోడ్డుకి మధ్యలో వినాయకుడి గుడి వస్తుంది . అక్కడ నుండి కొండను చూస్తే నందిలాగా కనిపిస్తుంది.
నామ స్మరణ చే అనుగ్రహించే స్వామి శ్రీ అరుణాచేశ్వరుడు.

అరుణాచల ఆలయానికి

నాలుగు దిక్కులా నాలుగు పెద్ద గోపురాలు

తూర్పు: రాజగోపురం(ఎత్తు 217అడుగులు) పడమర :పేయి గోపురం (ఎత్తు 144అడుగులు) దక్షిణం : తిరుమంజన గోపురం(ఎత్తు 157అడుగులు) ఉత్తరం: అమ్మణియమ్మ గోపురం(ఎత్తు171అడుగులు) – ఇవి కాక ఆలయం లోపల ప్రాకారంలో దక్షిణ, పడమర, ఉత్తర దిక్కుల్లో మూడు కట్టాయి (చిన్న) గోపురాలూ, నాలుగవ ప్రాకారానికి తూర్పు- పడమరగా వున్న భళ్ళాలగోపురం, కిళిగోపురంతో కలుపుకొని అరుణాచలేశ్వర ఆలయానికి మొత్తం తొమ్మిది గోపురాలున్నాయి.

arunachaleswaraalayam bird eye view
అరుణాచలేశ్వరాలయం తొమ్మిది గోపురాలు

ఆలయం కొలతలు: తూర్పు పడమరగా 700 అడుగులు; ఉత్తర వైపు 1479 అడుగులు; దక్షిణం వైపు 1590 అడుగులు; బయటి

ప్రాకారాల గోడల ఎత్తు 29 అడుగులు. సుమారు ఇరవైఐదు ఎకరాల విస్తీర్ణంలో 9 గోపురాలతో, పలు విమానాలతో (ఆగమశాస్త్రరీత్యా గర్భగుడిపైన నిర్మించిన గోపురాన్ని విమానం అంటారు) సువిశాలమైన మహానిర్మాణం అరుణాచలేశ్వర ఆలయం. ఈ గుడి పూర్తిగాచూడాలంటే (దర్శనసమయం కాకుండా) రెండు గంటలన్నా పడుతుంది.

ఇంక మనం ఈ ఐదవ ప్రాకారంలో ఉన్న విశేషాలను తెలుసుకుందాం. రాజగోపురం పక్కనే ఎడమవైపున నాలుగు స్తంభాలతో చిన్న మండపనిర్మాణం కనిపిస్తుంది . దీనిని తిట్టివాసల్ అంటారు. ఉత్సవాలప్పుడు దేవుని రాజగోపురంలోనుంచి కాకుండా, తిట్టివాసల్ మార్గం గుండా తీసుకువస్తారు. తిట్టివాసల్ పక్కన కనిపించే గేట్ లోపల కాంపౌండ్ లో ' మాసపిరప్పు మండపం' ఉంటుంది.

Tittivaasal
తిట్టి వాసల్ వెనుకవైపు

రాజగోపురం నుంచి లోపలకి ప్రవేశించగానే ఎదురుగుండా కనిపిస్తున్న ఆలయం కంబత్తు ఇళయనార్ సన్నిధి. అంటే స్తంభ

సుబ్రహ్మణ్యుని ఆలయం. తమిళంలో బోర్డుమీద 'మురుగన్ అరుణగిరినాథర్కు కాట్చి అళిత్తసన్నిధి(మురుగన్ అరుణగిరినాధర్ కు దర్శనమిచ్చిన సన్నిధి) అని రాసి వుంటుంది.అరుణాచలేశ్వరాలయానికీ అరుణగిరినాథర్ కి చాలా అవినాభావ సంబంధం ఉంది. ఆసక్తిదాయకమైన అరుణగిరినాథర్ కథ ద్వారా మనందరం తెలుసుకోవలసిన జీవిత సత్యాలు కొన్ని ఉన్నాయి.

Kabattu ilayanaar sannidhi
స్తంభ సుబ్రహ్మణ్య (కంబత్తు ఇళయనార్) ఆలయం

పుణ్యక్షేత్రాల స్థలపురాణాలలో సాధారణంగా భక్తులు తపస్సుచేసి భగవంతుడిని వేడుకొంటే, అక్కడ ఆ దేవుడు/దేవత వెలయడం, లేదా అడిగిన చోటికి వచ్చేటప్పుడు వెనుకకి తిరిగితే, నేను అక్కడే సెటిల్ అయిపోతానని చెప్పి, దేవుడు శిలారూపం దాల్చడం ; ఇటువంటి గాధలే మనం ఎక్కువగా వింటూ వుంటాం. అరుణాచల స్థలపురాణం అలాంటిది కాదు. మనిషిలో ఉండే సహజమైన అవలక్షణం అహంభావం. 'నేను గొప్ప లేదా ఎదుటివాడి గొప్పదనాన్ని నేను ఎందుకు ఒప్పుకోవాలి' . పైకి ఎన్ని కబుర్లు చెప్పినా అందరం అంతే! అరుణాచలేశ్వరలాయానికి సంబంధించిన

కథలన్నీ ఇటువంటి EGO తో నడచినవే. స్పెల్లింగులో GO ఉంది కానీ, అదెక్కడకి పోతుంది, జన్మాంతరంవరకూ Eక్కడే మనతోనే ఉంటుంది. ఆ అహంకారం (అజ్ఞానాంధకారం) అణగి, శరణాగత భావానికి మారడమే వెలుగు – అదే మనం దర్శించవలసిన సత్యమైన అరుణాచల జ్యోతి. సరిగ్గా అర్థం చేసుకుంటే ఈ అవలక్షణాన్ని తొలగించుకునే అవకాశమే అరుణాచలక్షేత్ర యాత్రాఫలం. ఈ విషయాన్ని ఇప్పటి మన ఆలయ సందర్శనలో కథారూపంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

అరుణగిరినాధుని కథ

పదహారవ శతాబ్దంలో తిరువణ్ణామలై ప్రాంతాన్ని ప్రౌఢదేవరాయలనే రాజు పరిపాలించుచుండెను. ఆకాలములో తిరువణ్ణామలై వూరిలో నివసించుచున్న దంపతులకు మొదటి సంతానముగా బాలిక 'ఆది' జన్మించెను. తరువాత అనేక సంవత్సరములైననూ వారికి సంతానము కలుగలేదు. పుత్రుని కొరకు ఆ దంపతులు అరుణాచలేశ్వరుని అనేక విధముల ప్రార్థించి, పూజలు చేయగా, దైవ కటాక్షముతో వారికి పుత్రసంతానము కలిగెను. ఆ బాలునికి వారు 'అరుణగిరినాధుడ' ని పేరు పెట్టారు. కొద్ది కాలమునకే

అరుణగిరినాధుని తల్లితండ్రులిరువురూ మరణించిరి. తనకన్నా వయసులో చాలా చిన్నవాడైన తమ్ముని, అక్కగారైన 'ఆది' విపరీతమైన గారాబముతో పెంచి పెద్ద చేసినది. తల్లితండ్రులు లేని అరుణగిరినాధుడు, అక్క గారాబమువలన అదుపాజ్ఞలులేక, చెడు సహవాసములుమరగి, స్త్రీ సాగంత్యమునకు దాసుడై, తన వ్యసనములకై ధనము కొరకు అక్కగారిని పీడించసాగెను.. ఒకానొక సందర్భములో తమ్ముని చెడునడతను సహింపలేక, పట్టరాని ఆక్రోశముతో 'ఆది' "నీకిచ్చుటకు నాదగ్గిర ఇంక ధనములేదు. నీకు స్త్రీ సుఖము కావలెనన్న నన్నే అనుభవింపుమని" దుఃఖముతో పలికెను .మాతృసమానురాలైన తన సోదరి శోకముతో అన్నమాటలు శరాఘాతములై, నిర్విణ్ణుడైన అరుణగిరినాధుడు, మనసు విరిగి, ఆత్మహత్య చేసుకొనదలచి అరుణాచలేశ్వరాలయములోని భళ్ళాల గోపురము మీదనుంచి దుమికెను.

అరుణగిరినాధుడు దైవకటాక్షమువలన జన్మించినవాడు కదా! అతనట్లు గోపురము పైనుంచి దూకగనే, మురుగన్ (సుబ్రహ్మణ్యస్వామి) ప్రత్యక్షమై, ఆతనిని తన చేతులలో తీసుకుని కాపాడెను. పిమ్మట మురుగన్, తనశూలముతో అరుణగిరినాధుని

నాలుకపై బీజాక్షరములు లిఖించెను. అరుణగిరినాధునికి దైవికమైన స్పందన కలిగి, మురుగన్ స్వయంగా పలికిన ముత్తుత్తరు అనే పదాలతో 'తిరుప్పుగళ్' గా తమిళ సాహిత్యంలో ప్రసిద్ధి గాంచిన పాటలతో అతడు సుబ్రహ్మణ్యస్వామిని కీర్తించెను. దైవానుగ్రహమువలన అతని నోటివెంట వెలువడిన ఈ అద్భుత కవితాగానము వలన అరుణగిరినాదునికి ఎనలేని కీర్తి సమకూరెను. ఆ సమయంలో ప్రౌఢదేవరాయల కొలువులో ఆస్థానకవిగా పేరు ప్రతిష్ఠలార్జించిన సంబంధునికి, అరుణగిరినాథర్ పై అసూయ కలిగి, 'స్వామి అనుగ్రహంవల్ల కవితాశక్తి కలిగి ఉన్నది నిజమే అయితే మురుగన్ ను ప్రత్యక్షముగా చూపించమని' రాజు ఆజ్ఞాపించేట్లుగా చేసెను. సంబంధుడు కాళీమాత ఉపాసకుడు. అందువలన అతను, అరుణగిరినాధుడు ప్రార్దించిననూ, మురుగన్ ప్రత్యక్షము గాకుండనట్లు కాళీమాతను ప్రార్థించి, కట్టు వేయించెను. అరుణగిరినాధుడు మురుగన్ ను ఎంతగా తన కవితాస్తుతులచే, ప్రార్థించిననూ, కాళీమాత ప్రభావముచే స్వామి ప్రత్యక్షము కాలేకపోయాను. అంతట అరుణగిరినాథర్ జ్ఞానదృష్టి వలన కాళీమాత కట్టువలననే మురుగన్ దర్శనమీయలేకపోతున్న విషయం గ్రహించి, ఎంతో ఆర్తితో మయూర వృత్తములతో

కాళీమాతను ప్రార్ధించెను. ఆ అద్భుతమైన కవితాగానానికి తన్మయమైన కాళీమాత, పారవశ్యంలో కట్టుమరచి ఉండగా, అదే అదనుగా మురుగన్ మయూరవాహనుడై అచ్చటవున్న స్తంభమునుండి ప్రత్యక్షమయ్యెను. ఈ సంఘటన తరువాత అరుణగిరినాధుని కీర్తిప్రతిష్ఠలు మరింత మార్మోగిపోయను. తరువాతి కాలములో ప్రౌఢదేవరాయలు తన కంటిచూపును కోల్పోయను. ఇదే అదనుగా సంబంధుడు కుటిలమైన ఆలోచనతో, కేవలం దేవలోకంలో లభించే పారిజాతపుష్పాల వలన రాజుకు చూపు రాగలదని, ఆ పుష్పాలను తీసుకురాగల సమర్ధుడు అరుణగిరినాధుడేనని రాజుతో చెప్పెను. వెంటనే పారిజాత పుష్పములను తెమ్మనమని రాజు అరుణగిరినాధుని ఆజ్ఞాపించెను. రాజాజ్ఞనుపాటిస్తూ, అరుణగిరినాథుడు, దివ్యశక్తుల సహాయంతో తన శరీరాన్ని తాత్కాలికముగా విడిచి, మరణించిన ఒక చిలుక శరీరంలోకి పరకాయ ప్రవేశముచేసి, పుష్పములు తెచ్చుటకు ఎగిరిపోయను. సంబంధుడు ఈ అవకాశమును చేజిక్కించుకుని, అరుణగిరినాథర్ భౌతికశరీరమును దహనము గావించెను. అరుణగిరినాథుడు పారిజాతపుష్పములను తెచ్చి, రాజుకు కంటిచూపు పొందునట్లు చేయగలిగిననూ, తన శరీరమును కోల్పోవుటచే, చిలుక

శరీరముతోనే అరుణాచలేశ్వరాలయ గోపురము మీద నివశించసాగెను. అరుణగిరినాధుడు 'యవ్వనములో తాను చేసిన దుష్కర్మముల ఫలితమేగానే భగవంతుడు తనకు ఈ విధముగా మానవశరీరము లేని పరిస్థితిని కలిగించినాడనీ , ఇందులో సంబంధుడు కేవలం నిమిత్తమాత్రుడనీ' గ్రహించినవాడై, శరణాగతిభావముతో చిలుక శరీరముతోనే తన కవితారచన కొనసాగించెను. అరుణగిరినాధుని రచనలు 'తిరుప్పుగళ్' 'కందర్ అనుభూతి' తమిళ సాహిత్యములో అద్భుత భక్తి కావ్యాలుగా ప్రసిద్ధి పొందాయి.

## Murugan Darshan to Arunagirinadhar

మురుగన్ స్తంభం నుండి అరుణగిరినాధుని వలన ప్రత్యక్షమగుట ఈ పోస్టు కు సంబందించిన ఫోటోలు కూడా గమనించగలరు

ఈ కథలో మనం తెలుసుకోవలసిన పాయింట్స్- సంబంధునిద్వారా 'మనకంటే గొప్పవాడు మన ఎదురుగానే ఉంటాడని EGO లేకుండా ఒప్పుకోవటం మంచి లక్షణం' . అరుణగిరినాధునిద్వారా 'మనం దుష్కర్మలు చేస్తే, భగవంతుడు పనిష్మెంట్ ఏదో రూపంలో ఇచ్చేస్తాడన్న' విషయం గమనించి జాగ్రత్తగా ప్రవర్తించడం .

‘దర్శించవలసిన విషయం’ ఇంత వుండబట్టే, లోపలికి అడుగుపెడుతూనే మొట్టమొదట అరుణాచలేశ్వరాలయ దర్శనం కంబత్తు ఇళయనార్ (స్తంభ సుబ్రహ్మణ్యుని) గుడితో మొదలవుతుంది. తమిళుల భాషాభిమానానికి ఇంకో ఉదాహరణ – ఇప్పటికీ ప్రతి సంవత్సరం ఆవణి మాసంలో (జూలై-ఆగష్టు) అరుణగిరినాధర్ కవితాగోష్ఠులు మూడు రోజులపాటు అరుణాచలేశ్వరాలయంలో నిర్వహిస్తారు!

అరుణాచల,స్మరణ మాత్రం చేత ముక్తినిచ్చే అరుణాచలేశ్వరుడు

” అరుణాచల ” అని ఒక్కసారి భక్తితో పిలిస్తే మూడు కోట్ల సార్లు ” ఓం నమః శివాయ ” అని స్మరించిన ఫలితాన్ని ప్రసాదిస్తాడు అంటే ఈ అరుణాచలేశ్వరుడు ఎంతటి కారుణ్య మూర్తో అర్ధం అవుతుంది .ఆ అరుణాచలుడు కొలువై ఉన్న అరుణగిరి కి ప్రదక్షిణ చేస్తే విశేష ఫలితం కలుగుతుంది.

అరుణాచలేశ్వరుడు :

మనకి అష్టమూర్తి తత్త్వము అని శివతత్త్వంలో ఒకమాట చెప్తారు. అంతటా ఉన్న పరమేశ్వర చైతన్యమును గుర్తించలేనపుడు సాకారోపాసన శివుని దేనియందు చూడవచ్చు అన్నదానిని గురించి

శంకర భగవత్పాదులు చెప్పారు. కంచిలో పృథివీ లింగం, జంబుకేశ్వరంలో జలలింగం, అరుణాచలంలో అగ్నిలింగం, చిదంబరంలో ఆకాశలింగం, శ్రీకాళహస్తిలో వాయులింగం, కోణార్కలో సూర్యలింగం, సీతగుండంలో చంద్రలింగం, ఖాట్మండులో యాజమాన లింగం – ఈ ఎనిమిది అష్టమూర్తులు. ఈ ఎనిమిది కూడా ఈశ్వరుడే. కాబట్టి ఇవి మీ కంటితో చూసి ఉపాసన చేయడానికి యోగ్యమయిన పరమశివ స్వరూపములు.

అరుణాచలంలో ఉన్నది అగ్నిలింగం. అగ్నిలింగం దగ్గర అగ్ని ఉండాలి. కానీ అరుణాచలంలోని శివలింగం దగ్గరికి వెళ్లి దర్శనం చేసుకుంటే అక్కడ మనకి అగ్ని కనిపించదు. అటువంటప్పుడు దానిని అగ్నిలింగం అని ఎందుకు పిలుస్తారు అనే సందేహం కలుగవచ్చు. అక్కడ రాశీభూతమయిన జ్ఞానాగ్ని ఉంది. అందుకే స్కాంద పురాణం అంది – జీవకోటి యాత్రలో ఒకచోట అడ్డంగా ఒక గీత పెట్టబడుతుంది. ఆ గీతకు ముందున్నది అరుణాచల ప్రవేశమునకు ముందు గడిపిన జీవితయాత్ర. అసలు జీవి అరుణాచలంలోకి ప్రవేశించినదీ లేనిదీ చూస్తారు. అరుణాచలంలోనికి ఒక్కసారి ప్రవేశిస్తే ఆ జీవి జీవితం ఇంకొకలా ఉంటుంది. కానీ అందరూ అరుణాచలంలోకి ప్రవేశించలేరు. అరుణాచల

ప్రవేశామునకు ఈశ్వరానుగ్రహం కావాలి. అరుణాచలం అంత పరమపావనమయినటువంటి క్షేత్రం.

అంతరాలయంలో ఉన్న శివలింగమునకు కొంచెం దగ్గరగా కూర్చుంటే మీకు ఉక్కపోసేసి చెమటలు పట్టేసి ఏదో కొంచెం వెలితితో సతమతం అయిపోతున్నట్లుగా అనిపిస్తుంది. అది తీవ్రమైన అగ్ని అయితే ఆ సెగను మీరు తట్టుకోలేరు. అందుకని ఈశ్వరుడు తానే అగ్నిహోత్రమని అలా నిరూపిస్తూంటాడు. అటువంటి పరమపావనమయిన క్షేత్రంలో వెలసిన స్వామి అరుణాచలేశ్వరుడు. మనం ఒకానొకప్పుడు శంకరుడిని ప్రార్థన చేస్తే ఆయన మనకిచ్చిన వరములను నాలుగింటిని చెప్తారు.

దర్శనాత్ అభ్రశదసి జననాత్ కమలాలే స్మరణాత్ అరుణాచలే కాశ్యాంతు మరణాన్ ముక్తిః!!

స్మరణము మనసుకు సంబంధించినది. మీరు ఇక్కడ అరుణాచల శివుడు అని తలచుకుంటే చాలు మీ పాపరాశిని ధ్వంసం చేస్తాను అన్నాడు. కేవలము స్మరించినంత మాత్రం చేత పాపరాషిని ధ్వంసం చేయగలిగిన క్షేత్రం అరుణాచల క్షేత్రం. ఇక్కడ పరమశివుడు మూడుగా కనపడుతూ ఉంటాడు అని పురాణం చెప్తోంది. అక్కడ ఒక పెద్ద పర్వతం ఉంది. దాని పేరే అరుణాచలం. అచలము అంటే

కొండ. దానికి ప్రదక్షిణం చేయాలంటే 14కి.మీ నడవాల్సి ఉంటుంది. ఆకొండ అంతా శివుడే. అక్కడ కొండే శివుడు. కొండ క్రింద ఉన్న భాగమును అరుణాచల పాదములు అని పిలుస్తారు. అక్కడికి వెళ్ళిన భక్తులు ఆ కొండకి ప్రదక్షిణ చేస్తారు. అలా చేస్తే ఎన్ని కోట్ల జన్మల పాపములో అక్కడ దగ్ధమవుతాయి. గిరి ప్రదక్షిణం అనేది మనం ప్రయత్నపూర్వకంగా చేయాలి. ప్రదక్షిణ ప్రారంభం చేయగానే ఒక వినాయకుడి గుడి ఉంటుంది. అక్కడ నమస్కారం చేసి అరుణాచలానికి ప్రదక్షిణానికి బయలుదేరతారు. అలా బయలుదేరినపుడు మొట్టమొదట దక్షిణ దిక్కున కనపడే లింగం యమలింగం. దక్షిణ దిక్కున ఉన్న యమధర్మరాజు అనుగ్రహం చేత మీకు ఆయువు వృద్ధి అవుతుంది. ప్రదక్షిణ చేసే సమయంలో చుట్టూ ఉన్న అన్ని ఆలయములను దర్శనం చేస్తూ చేయాలి. ఈ యమ లింగమునకు ఒక ప్రత్యేకత ఉంది. ఎముకలు విరిగిపోయిన వాళ్ళు ఎముకలు అరిగి బాధపడుతున్న వాళ్ళు అరుణాచలంలో యమలింగ దర్శనం చేస్తే ఆ ఎముకలు చాలా తొందరగా అంటుకుంటాయి. చాలా మందికి అలా జరిగాయి. అక్కడ గల యమలింగమునకు అటువంటి శక్తి ఉంది.

ప్రదక్షిణం చేస్తున్నప్పుడు నైరుతి దిక్కుకు వెళ్ళేటప్పటికి అక్కడ నైరుతి లింగం అని ఒక లింగం ఉంటుంది. అది రోడ్డు మీదికి కనపడదు. కాస్త లోపలికి ఉంటుంది. మనసు చాలా తొందరగా నిలకడ కలిగిన పరమశక్తిమంతమయిన ప్రదేశం నైరుతి లింగం అని చెప్తారు. నైరుతి లింగం దగ్గర కూర్చుని కాసేపు ధ్యానం చేసుకోవడమే, ఒక శ్లోకమో, ఒక పద్యమో, ఒక శివ సందర్భమో చెప్పుకోవాలి. ఆ నైరుతి లింగం దగ్గరే కావ్యకంఠ గణపతి ముని తపస్సు చేశారు. అరుణాచలేశ్వరుడు కావ్యకంఠగణపతి ముని తపస్సుకి తొందరగా పలికిన ప్రదేశం నైరుతి లింగాస్థానం. కాబట్టి నైరుతి లింగం దగ్గరకు వెళ్ళినప్పుడు అరుణాచలేశ్వరా నీ అనుగ్రహాన్ని మాయందు ప్రసరించు అని చక్కగా నమస్కారం చేసుకోవాలి.

అరుణాచల గిరి ప్రదక్షిణం చేస్తున్నప్పుడు ఉత్తర దిక్కుకు వెళ్ళేటప్పటికి అక్కడ ఉన్న లింగమును కుబేరలింగం అని పిలుస్తారు. అక్కడకు వెళ్ళి ప్రార్థన చేసినట్లయితే ఐశ్వర్య సంపత్తి కలుగుతుంది.

మనం పశ్చిమదిక్కుకు వెళ్ళినపుడు అన్నామలై అనే క్షేత్రం ఒకటి ఉంటుంది. అక్కడ ఒక శివాలయం ఉంది. అక్కడ చక్కని నంది

విగ్రహం ఉంది. అరుణాచలేశ్వరునికి చేసిన ప్రదక్షిణం ఇహమునందే కాక పరమునందు సుఖమును మోక్షమును కూడా ఇవ్వగలదు.

అరుణాచలంలో మూడు యోజనముల దూరం వరకు ఏ విధమయిన దీక్షకు సంబంధించిన నియమములు లేవు. అరుణాచల క్షేత్రంలో తూర్పు గోపురంలోంచి ప్రవేశిస్తాం. ఈ గోపురమును శ్రీకృష్ణ దేవరాయలు నిర్మాణం చేశారు. ఉత్తర దిక్కున మరొక గోపురం ఉంది. ఉత్తర గోపురంలోకి ఒక్కసారయినా వెళ్లి బయటకు రావాలి. అరుణాచలంలో అమ్మణ్ణి అమ్మాస్ అని ఒకావిడ ఒకరోజు ఒక సంకల్పం చేసింది. అప్పుడికి అక్కడ అంత పెద్ద గోపురం ఉండేది కాదు. 'ఈశ్వరా నేను ఐశ్వర్యవంతురాలను కాను. నేను ప్రతి ఇంటికి వెళ్లి చందా అడిగి వచ్చిన డబ్బుతో గోపురం కడతాను అని చందా ఇవ్వమని అడిగేది. ఎవరి ఇంటి ముందుకు వెళ్ళినా వాళ్ళ ఇంట్లో ఉన్న డబ్బు ఖచ్చితంగా ఎంత ఉన్నదో అణా పైసలతో లెక్క చెప్పేది. అందుకని ఆవిడ వచ్చేసరికి పట్టుకెళ్ళి చందా ఇచ్చేసేవారు. అలా సంపాదించిన సొమ్ముతో ఆవిడ పెద్ద గోపురం కట్టింది. తప్పకుండా ఉత్తర గోపురంలోంచి ఒకసారి బయటకు వెళ్లి లోపలికి వస్తూ ఉంటారు.

అరుణాచలం దేవాలయంలోకి ప్రవేశించగానే ఒక సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయం కనపడుతుంది. రమణ మహర్షి కూడా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అవతారమేనని పెద్దలు భావన చేస్తారు. ఆ తరువాత కుడివైపుకు వెడితే అక్కడ పాతాళ లింగం అని ఒక లింగం ఉంటుంది. అక్కడ మెట్లు దిగి లోపలికి వెళ్ళాలి. అక్కడ ఒక యోగి సమాధి ఉన్నది. ఆ సమాధి మీదనే పాతాళలింగం ఉంటుంది. తరువాత క్షేత్రమునకు సంబంధించిన వృక్షం ఇప్ప చెట్టు ఆలయమునకు కొంచెం దక్షిణంగా వెడితే కనపడుతుంది. ఆ చెట్టుక్రింద కూర్చుని కొన్నాళ్ళు తపస్సు చేశారు. అటువంటి పరమ పావనమయిన క్షేత్రం.

ఇది దాటగానే ఒక పెద్ద నంది కనపడుతుంది. దానిని మొదటి నంది అంటారు. దానిని దాటి ప్రాకారం లోనికి వెళ్ళినట్లయితే అరుణాచలేశ్వరుని దేవాలయం కనపడుతుంది. అరుణాచలేశ్వరుని శివలింగం చాలా పెద్దదిగా ఉంటుంది. అయ్యవారికి ఇటువైపున అపీతకుచాంబ అనే పేరుతో పార్వతీదేవి ఉంటుంది. ఈశాన్య లింగం వైపు వెళ్ళేటప్పుడు బస్సు స్టాండుకు వచ్చే రెండవ వైపు రోడ్డులో పచ్చయ్యమ్మన్ గుడి కనపడుతుంది. ఒకనాడు కైలాస పర్వతం మీద కూర్చున్న పరమశివుని కన్నులు వెనక నుంచి వచ్చి

పరిహాసమునకు మూసినా కారణం చేత లోకమంతా చీకటి అలుముకుంటే తద్దోషపరిహారార్థమని అమ్మవారు తపస్సు చేసి 'పచ్చయ్యమ్మన్' అనే పేరుతో అరుణ గిరియందు వెలసింది. పరమశివుడు తన వామార్ధ భాగంలోనికి అమ్మవారిని సుబ్రహ్మణ్యుడికి పాలివ్వడం కూడా మాని నాకోసం వచ్చిన దానివి కాబట్టి నిన్ను 'అపీతకుచాంబ' అని పిలుస్తున్నాను అని ఆ పేరుతో అమ్మవారిని తన శరీర అర్థభాగమునందు స్వీకరించాడు.

అరుణాచలంలో మామిడి గుహ' అని ఒక గుహ ఉంది. ఆ గుహాలో కూర్చుని కావ్యకంఠ గణపతి ముని ఉమాసహస్రం వ్రాశారు. లోపలి వెడుతున్నప్పుడు తూర్పు వైపును దాటి 'వల్లాల గోపురం' అని పెద్ద గోపురం కనిపిస్తుంది. కిలి గోపురం అక్కడే ఉంది.

అరుణాచలం కొండ సామాన్యమయిన కొండ కాదు. శివుడు స్థూలరూపంలో ఉన్నాడు. కొండగా ఉన్నాడు. దేవాలయమునందు శివలింగముగా ఉన్నాడు. అరుణాచలం కొండమీద దక్షిణామూర్తిగా ఇప్పటికీ ఉన్నాడని అంటారు. అరుణాచల గిరి ప్రదక్షిణ చేసేటప్పుడు శాస్త్రంలో ఒక మర్యాద ఉంది. ఎవరయినా ప్రదక్షిణ చేసే సమయంలో వాళ్ళ కాలుకాని, వేలు కానీ తెగి నెత్తురు ధారలై కారితే వేరొకరికి ఆ రక్తధారను ఆపే అధికారం లేదు. సాక్షాత్తు శ్రీమహాలక్ష్మి

వచ్చి తన పట్టుచీర కొంగుచింపి కట్టు కడుతుంది అని ప్రమాణము. స్కాందపురాణం అలా చెప్పింది. కాబట్టి అరుణాచలం అరుణాచలమే. అచలము అంటే కదలని వాడు. కదలనిది అంటే జ్ఞానము. ఎప్పుడూ తనలో తాను రామించే పరమేశ్వరుడు అచలుడై ఉంటాడు. అరుణము అంటే ఎర్రనిది. కారుణ్యమూర్తి. అపారమయిన దయ కలిగినది అమ్మ. అమ్మ అయ్య కలిసినది అరుణాచలం కొండ. భగవాన్ రమణుల మూర్తి ప్రతి ఇంట ఉండాలి. అందరం తిరువణ్ణామలై వెళ్ళాలి. అందరం గిరి ప్రదక్షిణం చేయాలి. మన పిల్లలకి అటువంటి మహాపురుషుని గురించి చెప్పాలి. సూరినాగమ్మ లేఖల పుస్తకం తప్పకుండా ఇంట్లో ఉంచుకుంటే మంచిది. ఆ పుస్తకం సులభశైలిలో ఉంటుంది. రమణులు ఎప్పుడెప్పుడు ఏమి మాట్లాడారో ఆ పుస్తకంలో చదువుతుంటే మీరు రమణాశ్రమంలో ఉన్నట్లుగా ఉంటుంది. రమణుల అనుగ్రహమును మనం పొందుతాము.

అందరూ భక్తితో " అరుణాచల శివ " అని స్మరించండి ... ఎన్ని సార్లు స్మరిస్తే అంత మేలు చేస్తాడు ఆ అరుణాచలేశ్వరుడు ...